



www.manavaarthamirror.com

# మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సంపుటి 02 — సంచిక 102 — రంగారెడ్డి — మంగళవారం 8 సెప్టెంబర్ 2026 — ఎడిటర్ :శ్రీధర్‌యాదవ్ — పేజీలు :8 — వేల:4/రూ


## ఏఐతో మానవ మేధస్సుకు ముప్పు..

- రామ్ గోపాల్ వర్మ
- ఆలోచన ఆధారిత ఉద్యోగాలు కనుమరుగయ్యే ప్రమాదం
- ఏఐను అందిపుచ్చుకోనివారికి భవిష్యత్తు కష్టమే
- పారిశ్రామిక విప్లవంతో పోల్చిన దర్శకుడు
- సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వర్మ పోస్ట్



తాతా మధు వ్యాఖ్యలతో

## స్పీకర్ భావోద్వేగం

- వ్యాఖ్యలు బాధించాయన్న గడ్డం ప్రసాద్
- సీతక్క కన్నీళ్లు చూసి కలత
- తెలియకుండానే కన్నీళ్లు వచ్చాయని వ్యాఖ్య
- తీర్మానం చేసి మండలికి పంపనున్న సభ





స్పీకర్ పై అవమానంపై

## సీఎం ఆగ్రహం

- సభ్యుడిని డిస్మిస్ చేయాలని రేవంత్ డిమాండ్
- చట్టసభల గౌరవాన్ని కాపాడాలన్న సీఎం
- స్పీకర్‌పై వ్యాఖ్యలు పథకం ప్రకారమేనని ఆరోపణ
- కేసీఆర్ బాధ్యత వహించాలని స్పష్టం



# అసెంబ్లీ గేటు వద్ద .. ఉద్రిక్తత

- బీఆర్ఎస్ నేతలతో పోలీసుల తోపులాట
- బ్లాక్ టీషర్టులతో వచ్చిన సభ్యులను అడ్డుకున్న పోలీసులు
- తోపులాటలో కిందపడ్డ హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి
- కేటీఆర్‌కు గాయాలు.. మహిళా ఎమ్మెల్యేల ఆవేదన
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీస్ స్టేషన్‌కు తరలింపు

హైదరాబాద్, సెప్టెంబర్ 7.

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలి రోజే ప్రధాన ద్వారం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై నిరసన వ్యక్తం చేస్తూ బ్లాక్ టీషర్టులు ధరించి అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద భారీగా మో హరించిన పోలీసులు నల్ల టీషర్టులు ధరించిన సభ్యులను లోనికి అనుమతించబోమని స్పష్టం చేయడంతో బీఆర్ఎస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా సమస్యలను ప్రస్తావించేందుకు వస్తున్న తమను అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమని వాదిస్తూ గేటు వద్దే

## ప్రతి ఎకరాకు నీరందించడమే లక్ష్యం

- సి యం చంద్రబాబు నాయుడు
- 'వాటర్ మ్యాన్'గా గుర్తింపు రావడం ఆనందంగా ఉందన్న సీఎం
- పోలవరం సహా 36 సాగునీటి ప్రాజెక్టుల పూర్తి లక్ష్యం
- కూటమి ఐక్యత, కార్యకర్తల పాత్రపై పార్టీ నేతలకు దిశానిర్దేశం



## కార్పొరేషన్లలోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం

- గుడిసెలు లేని తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం
- కేంద్రం నుంచి ఇళ్లకు సహకారం లేదన్న మంత్రి
- దసరా నాటికి రెండు లక్షల ఇళ్లు పూర్తి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



## ఎమ్మెల్యేల విధులకు ఆటంకం కలిగించవద్దు

- రాష్ట్ర పోలీసులకు హైకోర్టు ఆదేశాలు
- అసెంబ్లీ ఘటనపై హోంశాఖకు నోటీసులు
- ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దని స్పష్టీకరణ
- నిబంధనలు ఉల్లంఘిస్తే స్పీకర్ చర్యలు తీసుకుంటారని వ్యాఖ్య
- రెండు వారాలకు విచారణ వాయిదా



**హైదరాబాద్, సెప్టెంబర్ 07.** అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యేల విధులకు ఆటంకం కలిగించవద్దని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర పోలీసు శాఖకు కీలక ఆదేశాలు జారీ చేసింది. అసెంబ్లీ ప్రధాన ద్వారం వద్ద సోమవారం చోటుచేసుకున్న ఘటనల నేపథ్యంలో దాఖలైన పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం, ప్రజాప్రతినిధులు తమ రాజ్యాంగబద్ధ బాధ్యతలను నిర్వర్తించే విషయంలో ఎలాంటి అడ్డంకులు ఉండకూడదని స్పష్టం చేసింది. ఈ ఘటనపై పూర్తి నివేదిక సమర్పించాలని రాష్ట్ర హోంశాఖకు నోటీసులు జారీ చేసింది. అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకున్నారంటూ

## రైతాంగానికి మల్లారెడ్డి తీరని లోటు: సీఎం

- సంస్మరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి నివాళి
- రైతు సమస్యలపై నడిచే విజ్ఞాన సర్వస్వమని ప్రశంస
- రైతుల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత
- మల్లారెడ్డి సేవలకు చిరస్థాయి గుర్తింపు కల్పిస్తామని హామీ



## అరెస్టులు చేసినా.. మా పోరాటం ఆగదు

- విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల కోసం బిజెపీ నాయకుల ఆందోళన



**కల్వకుర్తి సెప్టెంబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి:-** తెలంగాణలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉద్యమాన్ని అక్రమ అరెస్టులతో అడ్డుకోలేరని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఈ సమస్యను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. విద్యార్థుల సమస్యల పై ప్రశ్నిస్తున్న బీజేపీ, బీజేవైఎం నాయకులను అరెస్టు చేయడం ద్వారా ఉద్యమాన్ని అణచివేయాలని ప్రభుత్వం చూస్తే అది మరింత ఉధృతమవుతుందని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును ఎవ్వరూ హరించలేరని అన్నారు. ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన మహాధర్నాకు అనుమతి ఇవ్వకపోయినా, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే వరకు తమ పోరాటం ఆగదని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గ ప్రసాద్, బీజేవైఎం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు ధన్నోజు నరేష్ చారి, పట్టణ అధ్యక్షుడు బాబీ లను అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు.

## కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో అనాథ పాఠశాల విద్యార్థులకు అల్పాహారం వితరణ

- ఒక్క చిన్న సహాయం చిన్నారుల ముఖాల్లో చిరునవ్వు తీసుకురాగలం- డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్



**వనస్థలిపురం మన వార్త మిర్రర్ ప్రతినిధి** వనస్థలిపురం అనాథ పాఠశాలలో కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో విజయ్ కుమార్ సౌజన్య గారి సహకారంతో 300 మంది అనాథ పాఠశాల విద్యార్థులకు అల్పాహారాన్ని అందిం చారు. కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ అనాథ పిల్లల అవసరంలో వారికి ఒక్క పూట భోజనం అందించగలిగితే మన జీవితంలో అంతకంటే గొప్ప పుణ్యం మరొకటి లేదు అని అన్నారు. ఒక్క చిన్న సహాయంతో ఇక్కడ ఉన్న చిన్నారుల ముఖాల్లో చిరునవ్వు తీసుకురాగలమని అన్నారు "ఇదే నిజమైన మానవత్వం.. ఇదే నిజమైన సేవ" అని అన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి అధికారులు, సమితి సభ్యులు పాల్గొన్నారు

## రాయికల్ మండల కేంద్రంలో నిరసన, ధర్నా నిర్వహించిన బి.ఆర్.యస్ శ్రేణులు



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 7** అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్నా బి.ఆర్.యస్ పార్టీ ఎంఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లను అక్రమంగా అరెస్టు నిరసిస్తూ రాయికల్ మండల, పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో రాయికల్ మండల కేంద్రంలో బి.ఆర్ .యస్ శ్రేణులు రోడ్డుపై బైటయించి ధర్నా చేపట్టడం జరిగింది. దాంతో పోలీసులు అక్కడకు చేరుకోని బి. ఆర్. యస్ నాయకులను ఆరెస్టు చేసారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్ కుమార్, మండల, పట్టణ కో- ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, సర్పంచ్ గుమ్మడి సంతోష్, ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డ, నాయ కులు మహేశ్వర్ రావు, చింతలపెల్లి గంగారెడ్డి, జకిలేటి హరిష్ రావు, కన్నక మహేందర్, రాజేందర్ గౌడ్, రమాపతిరావు, మంద రమేష్, ఎనుగంటి రవి, రాజేశ్వర్ రావు, కోలరాజు,కునుమల్ల రాజం, తిరుపతి రావు,ముంజాజ్, రాంప్రసాద్, తలారి రమేష్,సుతారి తిరుపతి, సాగం,గంగారెడ్డి,గంగమల్లయ్య, సత్యనారాయణ, భుక్యలక్ష్మి, బుజ్జక్క, సోహైల్, రాజేంధర్ రెడ్డి, నవీన్, జగతిరెడ్డి, లక్ష్మణ్, చిన్నా,రవి గౌడ్, నారాయణ, రాజేందర్ రెడ్డి,శ్రీను నాయక్, వినోద్, మహేష్, అస్లాం, బట్టు రంజిత్,కంది రంజిత్, రాజు, మంగిలాల్, రంజిత్, ముజాహిత్, గంగాధర్, బి.ఆర్.యస్ శ్రేణులు పాల్గొన్నారు.

# కరెంట్ కోతల పై బీజేపీ భగ్గుమంది..
# కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు

- హామీల అమలులో జాప్యం..

ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం: ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి



**కల్వకుర్తి సెప్టెంబర్ 7 వార్త మిర్రర్ :-** ఊర్కొండ: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు కరెంట్ కష్టాలు మొదలయ్యాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఊర్కొండ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద బీజేపీ మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యుత్ కోతలకు నిరసనగా ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు పంటలను



కాపాడుకునేందుకు విద్యుత్ కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. వర్షాలు సక్రమంగా లేక ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న రైతులకు కరెంట్ కోతలు మరింత భారంగా మారాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలు, యువత, పేదలకు సంబంధించిన సంక్షేమ పథకాల అమలులో అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. "హామీలతో అధికారంలోకి రావడం కాదు.. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. కరెంట్ కోసం రైతులు రోడ్డెక్కే పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం" అని జనార్ధన్ రెడ్డి మండిపడ్డారు. ప్రజలకు అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## రాయికల్ లో జర్నలిస్ట్ లకు ఇండ్లు మంజూరు చేయాలి

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 7**
అర్హులైన విలేఖరులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసి ఇండ్లు నిర్మాణం చేసి జర్నలిస్ట్ కాలనీ ఏర్పాటు చేయ ాలని రాయికల్ ప్రెస్ క్లబ్ ఠిజాక్ రి అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ ,ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య, కడకుంట్ల జగదీశ్వర్ లు అన్నారు. రాయి కల్ పట్టణంలో అనువైన ప్రదేశం డబుల్ బెడ్ వద్ద ఉన్న స్థలాన్ని, నిరుపయోగంగా డబుల్ బెడ్ రూమ్ ల సముదాయంలో కూడ మండల వ్యాప్తంగా వివిధ వార్త మాధ్యమాలలో పని చెస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా నిలిచినా జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు మంజూరు చేయవలసిందిగా, నిరుప యోగంగా ఉన్న మధ్యలో నిలిచినా డబుల్ బెడ్ రూమ్ భవనలను ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వార పూర్తీ చేసి సీనియారిటీ ప్రతి పదికన జర్నలిస్టు లకు కేటాయిం చవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ అంశంపై తహసీ ల్దార్ నాగార్జున సానుకూలంగా స్పందించారు. ఇట్టి కార్యక్రమంలో ఎండి ముజఫర్, గుర్రాల వేణు , ఉపధ్ య్క్షులు యాచమనేని కిరణ్ కుమార్, సింగని శ్యామ్ సుం దర్, సహా కార్యదర్శి తిరుమల



శంకర్, పాత్రికేయులు ఓరుగంటి బీమారాజ్, ఇమ్మడి విజయ్, కల్లెం శ్రీనివాస్, మాలావత్ వెంకటేష్, గంట్యాల ప్రవీణ్, మహమ్మద్ షాకీర్, కోమటి రెడ్డి కృష్ణ రెడ్డి, గంట్యాల ప్రవీణ్ ,మావ ఎడిపల్లి లక్ష్మన్ గట్టుపల్లి నరేష్ ,దుగ్యాల రమాపతి రావు ,వ ారుతి, ఇర్ఫాన్, కొండ కళ్యాణ్ ఉరుమాండ్ల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## దశమి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

- స్వామి వారికి పంచామృత అభిషేకం, ముడుపు సమర్పణ
- ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ



**వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 7** ఆదివారం భానువాసరే శ్రావణ మాసం శుక్ల పక్షం దశమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం సూర్య భగవానుని విశిష్టత :ఆదివారం -- సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు. ఇట్టి కార్యక్రమములోఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, సహాయ కోశాధికారి గోపి-స్వాతి, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, భారతాల రాజసాగర్, వేముల రాజేష్, ప్రవీణ్ కుమార్ -ప్రియదర్శిని, లక్ష్మి నారాయణ, రేగొండ జ్యోతి -లక్ష్మి నారాయణ, హరి కృష్ణ -శ్రీ లక్ష్మి, తా టిపల్లి ప్రవీణ్ కుమార్ -చైతన్య, దావదాస్, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. సూర్యుని మంత్రం: ఓం భాస్కరాయ విద్మహే మార్తశీడాయ దీమహే తన్నో సూర్య ప్రచోదయాత్. ఓం సూర్యాయ నమః

## వరి సన్న రకాల పంటల క్షేత్ర పరిశీలన

**వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 7**
జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా, వ్యవసాయ శాఖ అధికారులు, ఆర్ఏఆర్ఎస్ పొలాస శాస్త్రవేత్తలు సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామశీలో సాగు చేస్తున్న వరి సన్న రకాల పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పంట పరిస్థితి, రైతులు అవలంబిస్తున్న యాజమాన్య పద్ధతులను పరిశీలించి, సమతుల్య ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, కలుపు నివారణ, చీడపీడలు, తెగుళ్ల నియంత్రణపై రైతులకు శాస్త్రీయ సూచనలు అందించారు. అనంతరం ఆయా గ్రామాల్లో సాగు చేస్తున్న కూరగాయల పంటలు, పూల పంటల క్షేత్రాలను కూడా అధికారులు, శాస్త్రవేత్తలు సందర్శించారు. ఆయా పంటల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి, రైతులు పాటిస్తున్న సాగు పద్ధతులు, ఎరువులు, నీటి వినియోగం, చీడపీడలు--తెగుళ్ల పరిస్థితిపై రైతులతో చర్చించారు. కూరగాయలు, పూల పంటల్లో నాణ్యమైన దిగుబడి సాధించేందుకు శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను పాటించాలని, పంటలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ చీడపీడలు, తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని శాస్త్రవేత్తలు




రైతులకు సూచించారు. అవసరమైన సాంకేతిక సలహాల కోసం సమీపంలోని వ్యవసాయ శాఖ అధికారులు మరియు శాస్త్రవేత్తలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ. ప్రదీప్, స్థానిక ప్రజా ప్రతినిధులు, పొలాస శాస్త్రవేత్తలు కే. స్వాతి, వై. స్వాతి, కే. భవ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై భారతీయ కిసాన్ సంఘ్ ఉద్యమ బాట



**వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 7**శనివారం మేడ్చల్‌లో జరిగిన భారతీయ కిసాన్ సంఘ్ (బికేఎస్) తెలంగాణ రాష్ట్ర విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 300 మందికి పైగా రైతు ప్రతినిధులు పాల్గొన్నారు. భారతీయ కిసాన్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రంగారావు గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై విస్తృతంగా చర్చించారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 25న రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశం తీర్మానించింది.

**వరంగల్ డిక్లరేషన్‌పై ప్రభుత్వం సమాధానం చెప్పాలి**

వరంగల్ డిక్లరేషన్ పేరుతో రైతులకు ఇచ్చిన హామీలన్నింటినీ ప్రభుత్వం నెరవేర్చాలని భారతీయ కిసాన్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర శాఖ డిమాండ్ చేసింది. సమావేశంలో రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, డిమాండ్లపై చర్చించి కింది తీర్మానాలు చేశారు:1. వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలి. 2. సంవత్సరానికి ఎకరానికి రూ.15,000 రైతు భరోసా అందిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి. 3. ఎల్‌నినో ప్రభావంతో తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొన్న నేపథ్యంలో, వ్యవసాయానికి అవసరమైన మేరకు 18 గంటల నిరంతర విద్యుత్ అందించాలి. 4. ప్రభుత్వం గతంలో ప్రకటించిన విధంగా అన్ని రకాల ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ వర్తింపజేయాలి. 5. వరంగల్ డిక్లరేషన్‌లో హామీ ఇచ్చిన విధంగా అన్ని పంటలకు బోనస్ అందించాలి. 6. రైతు బీమా పథకాన్ని పునరుద్ధరించి, రైతులందరికీ వర్తింపజేయాలి. 7. నిలిపివేసిన ఫసల్ బీమా యోజనతో పాటు పశువుల బీమా పథకాన్ని అమలు చేయాలి. 8. కొత్త భూచట్టంలోని 22-ఏ నిబంధనను రైతుల పట్టా భూములకు వర్తింపజేయడం సరికాదు. రైతులు ఇబ్బందులు పడకుండా ఈ నిబంధనను వెంటనే తొలగించాలి. 9. రియల్ ఎస్టేట్ వెంచర్ల వల్ల వ్యవసాయ భూములకు దారులు లేకుండా పోయి రైతులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని ప్రభుత్వం పరిష్కరించాలి. ప్రతి కమతానికి సరైన దారి ఉండేలా చర్యలు తీసుకోవాలి. 10. గ్రామాల నుంచి వ్యవసాయ పొలాలకు వెళ్లే డొంకదారులను అభివృద్ధి చేసి, రైతులకు రాకపోకల సౌకర్యం కల్పించాలి. 11. వ్యవసాయానికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న అటవీ జంతువుల సమస్యకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలి. 12. హైదరాబాద్ చుట్టూ ఉన్న అవుటరు (ఒఆర్ఆర్) రింగ్ రోడ్డు ద్వారా జిల్లాలకు వెళ్లే అన్ని రోడ్ల కూడలిలో కూరగాయల మార్కెట్లు ఏర్పాటుచేసి రైతులు కూరగాయలు తీసుకుని వచ్చి అవస్థలు పడకుండా అవుటరు ఒఆర్ఆర్ వద్దనే అమ్ముకుని వెళ్లేటట్లుగా రింగ్ రోడ్డు చుట్టూ అన్ని రోడ్లకు కూరగాయల మార్కెట్ లు ఏర్పాటు చేయాలి. 13. గ్రామాల్లో ధాన్యం,మొక్కలు,..ఎండిపోయి అమ్ముకోవడానికి ప్రతి గ్రామానికి కాళ్ళలకు కనీసం 5 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించాలి. పైన పేర్కొన్న అన్ని అంశాలపై భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్రస్థాయి సమావేశంలో కార్యకర్తలు విస్తృతంగా చర్చించి తీర్మానాలు చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని భారతీయ కిసాన్ సంఘ్ డిమాండ్ చేసింది. ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈ సమావేశంలో రాష్ట్ర సంఘటన కార్యదర్శి రాజిరెడ్డి, సురేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, లావణ్య, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# భ్రమరాంబిక ప్రాపర్టీస్ నూతన లేఔట్ లో సినీ ప్రముఖుల సందడి.!

**- భూమి పూజలో పాల్గొన్న- సినీ దర్శకులు శంకర్, జబర్దస్త్ ఆర్టిస్ట్ బుల్లెట్ భాస్కర్, శాంతి స్వరూప్**

**మహేశ్వరం వార్త మిర్రర్ ప్రతినిధి** భారత్ ఫీచర్ సిటీ లో భ్రమరాంబికా ప్రాపర్టీస్ వారి (హెచ్ ఎం డి ఏ) ఫ్రీ లాంచింగ్ లో సినీ ప్రముఖుల సందడి, భారత్ ఫీచర్ సిటీ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్ ఫీచర్ సిటీలో మహేశ్వరం సిటీకి, శ్రీశైలం హైవే కి అతి దగ్గరలో కందుకూరు శ్రీశైలం హైవేకు అతి దగ్గరలో 100 ఫీట్ రోడ్ లో నూతన (హెచ్ఎండిఏ) వెంచర్ ను లాంచ్ చేసిన బ్రమరాంబిక ప్రాపర్టీస్ అధినేత బండారు మణిదీప్.భ్రమరాంబిక ప్రాపర్టీస్ అధినేత బండారు మనుదీప్ మాట్లాడుతూభాగ్యనగరంలో హైటెక్ సిటీ నిర్మిస్తున్నప్పుడు మనలో అవగాహన లేకపోవడం వల్ల అక్కడ పెట్టుబడును పెట్టలేకపోయాము, ఈరోజు హైటెక్ సిటీ లో గజం కోటి రూపాయల విలువ పలుకుతుండడం మనం కళ్లారా చూస్తున్నాము, నేడు మన ముందు భారత్ ఫ్యూచర్ సిటీ తెలంగాణ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ నేడు మనం పేద, మధ్యతరగతి ప్రజలు ఇక్కడే ఆర్థిక అభివృద్ధిలో పురోగతి సాధించాలని, మా





భ్రమరామిక ప్రాపర్టీస్ పేద, మధ్యతరగతి, ప్రజలకు ఇన్వెస్ట్ చేయడానికి అందుబాటులో అతి తక్కువ ధరలో ఈ వెంచర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంగోత్ కృష్ణ నాయక్, గుండగని మధు గౌడ్, సూధం శేఖర్ సాగర్, హైదరాబాద్ మిర్రర్ దినపత్రిక ఎడిటర్ ఏలే భాస్కర్, ధర్మారెడ్డి, రామ్ రెడ్డి, చంద్రారెడ్డి, అంబేద్కర్ యూనివర్సిటీ ప్రొఫైసర్ వెంకటయ్య, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ కమటం నాగరాజు, ప్రముఖ రియాల్టర్లు తదితరులు పాల్గొన్నారు

## మోత్కూర్‌లో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి....!



**వార్తా మిర్రర్ మోత్కూరు సెప్టెంబర్ 7**మోత్కూర్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, నిరుపేద కుటుంబాల సొంతింటి కల సాకారం అవుతోందని జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి అన్నారు.మోత్కూర్ మున్సిపాలిటీ 2వ వార్డుకు చెందిన లికూసంపెల్లి శోభారాణి లి నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఈరోజు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లిజిల్లా మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి లి తన చేతుల మీదుగా నూతన గృహాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒక గొప్ప భరోసాగా నిలుస్తోందన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుని గృహప్రవేశం చేసుకున్న శోభారాణి కుటుంబానికి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు."ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం" అని పైళ్ల సోమిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆఏరియా మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ కురిమిళ్ళ ప్రమీల రాములుకుసంపల్లి శోభారాణి కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందించడం జరిగింది....ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్న గౌడ్,బిసు శ్రీకాంత్ గౌడ్,మెంట రమణా నాగేష్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు నిమ్మల శీను యూత్ కాంగ్రెస మండల అధ్యక్షుడు ఎర్రనపల్లి సందీప్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్ కుమార్ యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు అవిశెట్టి మధు సీనియర్ నాయకులు కారుపోతుల శ్రీనివాస్, బీసు రాహుల్‌పట్టురి కోటియూత్ నాయకులు శివాజీ,అన్నపురెడ్డి భాను, గుంటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల అరెస్టుపై నిరసన...లాలాపేటలో అడ్డుకున్న పోలీసులు





**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 7 :** అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ నాయకులు లాలాపేటలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం వైపు నుంచి తార్నాక వైపు నిరసన ర్యాలీగా వెళ్తుండగా పోలీసులు అడ్డుకుని కార్యక్రమాన్ని నిలిపివేశారు.ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ టీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జింకల మల్లేష్ మాట్లాడుతూ.. అసెంబ్లీలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అప్రజాస్వామికమని ఆరోపించారు. ఎమ్మెల్యేలు ధరించిన చొక్కాలను సైతం పోలీసులు లాగివేసే పరిస్థితి రావడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సునీల్ ముదిరాజ్, వేణుగోపాల్‌రెడ్డి, ఎర్ర నాగరాజ్, తుంగ లక్ష్మణ్, నాగేశ్వరరావు, రాజ్ నరసింహా, కృష్ణస్వామి, కాజా పాషా, వనజ ముదిరాజ్, పద్మ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల కోసం త్వరలో రైతు బజారు ఏర్పాటు-

**- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి**

- ప్రజలు కందకం భూములను స్వచ్ఛందంగా ఇవ్వాలి

కందకం భూముల్లో అభివృద్ధి చేసి చూపిస్తా.!



సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీలో కబ్జాలో ఉన్న కందకం భూములను స్వాధీనం చేసుకొని రైతు బజార్ ఏర్పాటు చేసి దాంట్లో ప్రతి వ్యాపారస్తులకి షెడ్లు వేసి అందిస్తానని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి హామీ ఇచ్చారు. రైతు బజారే కాదు "ఓపెన్ పార్కులు "ఓపెన్ జిమ్" వికలాంగుల భవనం" మహిళ సంక్షేమ సంఘ భవనం" అంగన్వాడి కేంద్రాలను కూడా సొంత భవనాలను నిర్మిస్తామని తెలిపారు. గ్రామంలో ఎన్నో ఎకరాల స్థలం గ్రామానికి ఉంది అని తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కందకం భూముల్లో సొంత భవనాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి

**కందకం భూములు అంటే పూర్వం గ్రామ రక్షణకు- నేడు గ్రామ అభివృద్ధికి ఉపయోగపడాలి.!**

కందకం భూములు అంటే పూర్వకాలంలో శత్రువులు లేదా క్రూర జంతువుల దాడి నుండి గ్రామాన్ని రక్షించుకోవడమే ముఖ్య ఉద్దేశం.! గ్రామ గోడల చుట్టూ రక్షణగా తవ్విన కందకాల స్థలాలు కాలక్రమమైన కబ్జాకు గురవుతూ వస్తున్నాయి, గత సర్పంచులు ఎవరు కూడా కందకం భూముల కబ్జాలపై కన్నెత్తి చూడకపోవడంతో నేడు గ్రామంలో నూతన భవనాలు మంజూరైన కట్టడానికి స్థలాలు లేకుండా పోయాయి. ఏ నాయకుడిని నోటా విన్న మనకు రెవెన్యూ లేదు..! రెవెన్యూ లేదు..! అనే సమాధానాలు ఇప్పటివరకు వచ్చాయి ఇకనైనా గ్రామాభివృద్ధికి గ్రామ కందకం భూములను గ్రామపంచాయతీకి స్వచ్ఛందంగా అందించి గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలే ముందడుగు వేయాలని "విధ్వంసం నుంచి గ్రామాన్ని వికాసం వైపు" నడిపించాల్సిన బాధ్యత మనదే..అంటున్న గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి, పాలకవర్గ సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు

## కాంగ్రెస్ లో రెడ్లకు ఒక న్యాయం...

# బీసీలకు మరో న్యాయమా..?

**– తెలంగాణ రాజ్యాధికార పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి శికిలమెట్ల సతీష్ నాయి**



**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి** కొండ సురేఖ మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి సికీల మెట్ల సతీష్ నాయి తీవ్రంగా ఖండిం చారు. బీసీల హక్కులు ఆత్మగౌరవం కోసం ప్రశ్నిస్తే ఒకప్పుడు తీన్మార్ మల్లన్న పై సస్పెన్షన్ వేటు వేశారని ఇప్పుడు బిసి వర్గానికి చెందిన కొండ సురేఖ ను మంత్రి పదవి నుంచి తొలగించడం బీసీల పట్ల వివక్షకు నిదర్శనమని ఆరోపించారు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జగ్గారెడ్డి, జక్కడి చరణ్ రెడ్డి, తదితర రెడ్డిల విషయంలో ఇదే ప్రమాణాలు ఎందుకు వర్తించవని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రెడ్డి సామాజిక వర్గానికి ఒక న్యాయం బీసీలకు మరో న్యాయమా అని ప్రశ్నించారు

## తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము

**– గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి**



ఎల్బీనగర్ 7 సెప్టెంబర్ :భారత రాజ్యాంగం కల్పించిన అత్యున్నతమైన పవిత్ర పీఠంపై ఆసీనులై ఉన్న దళిత బిడ్డ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై దొరల గడిల బానిస ఎమ్మెల్సీ తాతా మధు ఇష్టానుసా రంగ నోరుపారేసు కోవడం బిఆర్ఎస్ పార్టీ యొక్క దళిత వ్యతిరేక వైఖరికి అహంకా రానికి నిదర్శనం అని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి విమర్శించారు.అధికారం కోల్పోయామనే అక్కసుతో దళిత నాయకత్వం ఎదుగుతుంటే చూసి ఓర్వలేక రాజ్యాంగ వ్యవస్థలను కించపరిచేలా మాట్లాడటం బిఆర్ఎస్ పార్టీ సంస్కారహీనత కు పరాకాష్ట స్పీకర్ తల్లిని అవవ మానించేలా మాట్లాడటం అందరికీ జరిగిన అవమానంగా భావిస్తున్నామని గుర్తు చేశారు. మనందరం ముక్త కంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందని, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఖండించాలని చెప్పారు. ఇలాంటి దుర్మార్గపు పోకడలను నియంత్రి ంచాలి, ఇది అత్యంత తీవ్రమైన నేరమని అన్నారు. సభా ప్రాం గణంలో సభాపతి పై అంత అభ్యంతరకరమైన భాష సభాపతి ని ఆయన కుటుంబ సభ్యులను అవమానిస్తూ మాట్లాడడం దుర్మార్గమన్నారు. ఇది కేవలం దళితులకు జరిగిన అవ మానం కాదని ఇది అందరికీ జరిగిన అవమానం తెలంగాణ చరిత్రలో చీకటి రోజు అని కేవలం స్పీకర్ కి కాదు 4 కోట్ల ప్రజల ఆత్మగౌరవానికి జరిగిన అవమానమని అన్నారు. భారతదేశ చరిత్రలో ఏ చట్టసభల్లోనూ ఇలాంటి దుర్మార్గమైన, హేయమైన సంఘటన జరగలేదని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి సభ్యుడు మాట్లాడాల్సిన అవసరం ఉందని చిలుక గుర్తు చేశారు.సభా మర్యాదను కించపరిచిన సభ్యుడిని వెంటనే అనర్హుడిగా ప్రకటించాలని, ప్రతిపక్ష నాయకులు సభకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ కి రాకుండా వారిని ప్రోత్సహించిన బి ఆర్ఎస్ ప్రతిపక్షనేత కేసీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని చిలుక మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ తీరుకు నిరసనగా బీఆర్ఎస్ ధర్నా

సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేత

మునుగోడు మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం సెప్టెంబర్,07( వార్త మిర్రర్)** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తీవ్ర కాలయాపన చేస్తోందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, హక్కుల సాధన కోసం మళ్లీ ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కేసీఆర్ హయాంలోనే రైతుబంధు, కేసీఆర్ కిట్లు, కళ్యాణలక్ష్మి వంటి సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గంలో విస్తృత అభివృద్ధి పనులు జరిగాయని గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం బీఆర్ఎస్ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. హామీల అమలును కోరుతూ ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కూసుకుంట్ల సత్తిరెడ్డి, సుర్వి యాదయ్య గౌడ్, అందోజు శంకరాచారి, నర్రీ నరసింహ, జక్కర్తి పాపయ్య, నలపరాజు రమేష్, చిత్రసేనారెడ్డి, రాచకొండ గిరి, పాండురంగ నాయక్, రాజు నాయక్, తరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిల విడుదలకు అసెంబ్లీ ముట్టడి

....అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు: బీజేపీ



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 7:** విద్యార్థుల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మహంకాళి--సికింద్రాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు భరత్‌గౌడ్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు, సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు .అసెంబ్లీ ముట్టడి సందర్భంగా పోలీసులు బీజేపీ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అయినప్పటికీ విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల కోసం తమ నిరసన కొనసాగిస్తామని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. అరెస్టులతో ఉద్యమాన్ని అడ్డుకోలేరని, బారికేడ్లతో ప్రజల గొంతును మూయించలేరని పేర్కొన్నారు. విద్యార్థుల ఫీజు బకాయిలు, ఉపకార వేతనాలను తక్షణమే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందు, హరి, గడ్డం నవీన్, శారద, మహంకాళి--సికింద్రాబాద్ జిల్లా మేధావుల విభాగం కన్వీనర్ శ్రీరామ్ వెంకట్, తార్నాక డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించండి

- మల్లాపూర్ ప్రజావాణి లో భారతీయ కిసాన్ సంగ్ వినతి




**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 7** భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు విద్యుత్ కొరతతో పంటలకు సరైన సమయంలో నీరందక ఎరువుల కొరతతో పంట వేసి నెలలు గడిచిన ఎరువులు అందక దిగుబడి తగ్గిపోయి ఆస్కారం ఉంది. కాబట్టి సకాలంలో విద్యుత్, ఎరువులను అందించి పంటల బీమా పథకాన్ని అమలు చేసి, రైతులను ఆదుకోవాల్సిందిగా మల్లాపూర్ పట్టణం ప్రజావాణిలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షులు కాసార భూమరెడ్డి, మండల అధ్యక్షులు కళ్లెం మైపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పోచంపల్లి చిన్న రమేష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మొరపు గంగారాజం, డబ్బారమేష్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు ఏనుగు ఆనంద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల అరెస్టు అప్రజాస్వామికం

-ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసేవరకు పోరాడుతాం

-బిజెపి రాష్ట్ర నాయకులు మర్రిపెల్లి సత్యమ్



**వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 7** తెలంగాణ రాష్ట్రంలో నలభై లక్షల మంది విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన 15 వేల కోట్ల బకాయిలు చెల్లించేవరకు బిజెపి పార్టీ పోరాటం చేస్తుందని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్ తెలిపారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించాలని బీజేపీ నేతలు శాంతియుతంగా నిరసన తెలియజేయడానికి అనుమతి కోరితే తెలంగాణ ప్రభుత్వం అనుమతి నిరాకరించడం వల్లనే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టాల్సి వచ్చిందని ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా బిజెపి నేతలను కార్యకర్తలను ఎక్కడికక్కడ అడ్డుకొని దాడులు చేసి అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లకు తరలించడం అప్రజాస్వామికమని అన్నారు. విద్యాశాఖ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యా శాఖ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని మర్రిపెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు. గత ఆరు సంవత్సరాల కాలం నుండి తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వడం లేదని దీనివల్ల వేలాది మంది విద్యార్థులు తమ చదువు పూర్తి చేసుకున్న కూడా ప్రభుత్వం రీయింబర్స్మెంట్ ఇవ్వనందున కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికెట్లు తమ వద్దనే ఉంచుకోవడం వల్ల చదువు పూర్తి చేసుకున్న యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతే కాకుండా తెలంగాణలోని గురుకుల పాఠశాలలు అరవై శాతం అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయని ప్రభుత్వం అద్దె కట్టలేని దుస్థితిలో ఉంటే పాఠశాలల యాజమాన్యాలు తాళాలు వేసిన ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని దున్నపోతు మీద వాన పడ్డట్లు ఉందని ఎద్దేవా చేశారు. విద్యా శాఖను నిర్వీర్యం చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గద్దె దించేవరకు విద్యార్థుల పక్షాన పోరాడుతామని అన్నారు. పదవ తరగతి పాసైన విద్యార్థులకు 10,000 ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థులకు 20,000 డిగ్రీ పాసైన విద్యార్థులకు 50,000 పీజీ పాసైన విద్యార్థులకు లక్ష రూపాయలు బి.టెక్ ఎం.టెక్ లాంటి కోర్సుల్లో పాసైన విద్యార్థులకు 5 లక్షల రూపాయలు ఇస్తామని మోసం చేసిన విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేసే వరకు పోరాడుతామని అన్నారు. ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కోట మల్లేశం ఉపాధ్యక్షులు వరద రాము మండల నాయకులు అజ్మీరా ఇంద్ర నాయక్, అంకమల్ల అనిల్, కడారి రాజిరెడ్డి, కూన సాగర్, బూరుగు నిఖిల్ పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆధ్వర్యంలో ..

# హయత్ నగర్ తాసిల్దార్ కార్యాలయం ముట్టడి,ధర్నా



**ఎల్బీనగర్ 7 సెప్టెంబర్ :** పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో హయత్ నగర్ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా సందర్భంగా పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, చౌక ధరల దుకాణాల ద్వారా 14 రకాల నిత్యవసర సరుకులు సరఫరా చేయాలని, ప్రభుత్వ వైద్యశాలలను పటిష్టం చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చంద్రమోహన్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి లు మాట్లాడుతూ ప్రభుత్వము పేదలైన ప్రజలకు ఇల్లు స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్, ఆర్డిఓ, మరియు తాసిల్దార్ ల కి అనేక పర్యాయాలు విజ్ఞప్తులు చేశామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కానీ, ఎమ్మార్వో, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయంలో తాస్సారం చేస్తున్నారని, తక్షణమే పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. గ్రామాలలో జీవనం కొనసాగించ లేక హైదరాబాదుకు వలసలు వచ్చి అద్దె ఇళ్లలో ఉంటూ తమ జీవనాన్ని దుర్భరంగా గడుపుతున్నారని, ఈ పేదలకు కనీసం ఉండడానికి 60 గజాల జాగా ఇచ్చి ఇల్లు నిర్మాణానికి సహకరించాలని ప్రభుత్వాన్ని ఎమ్మార్వో ద్వారా కలెక్టర్ ని కోరారు. సాహెబ్ నగర్ లోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, పేదలు గుడిసెలేసుకోవడానికి వెళ్తే సిపిఎం నాయకుల పైన పేదలపైన కేసులు పెట్టి జైలుకు పంపారని కానీ అక్రమాలకు పాల్పడుతుంటే ఆ భూమిని కాపాడటంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గుర్తు చేశారు. సాహెబ్ నగర్ కలాన్ 71 సర్వేనెంబర్ 14 ఎకరాలు అంతా వీకర్ సెక్షన్ కి ఇచ్చినప్పటికీ ఇంకా భూమి ఆక్రమణకు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ విషయమై కలెక్టర్, ఎమ్మార్వోల దృష్టికి గతంలోనే తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. చంద్రమోహన్, జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి, ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, హయత్ నగర్ సర్కిల్ కమిటీ సభ్యులు చింతపల్లి కృష్ణయ్య, భీమనపల్లి కనకయ్య, బిట్రా మూర్తి, కొత్త బిక్షపతి గౌడ్, వెంకన్న, ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ సభ్యులు రామస్వామి, లక్ష్మణ్, కాశయ్య రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ బగాయతులో ఈనెల 13న భూమి పూజ

భూమి పూజకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వేల సంఖ్యలో ఆర్యవైశ్య ప్రతినిధులు తరలి రావాలి

రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పిలుపు





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి , వార్తా మిర్రర్ , సెప్టెంబర్ 7** : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని ఉప్పల్ బగాయత్లో రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల కోసం కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో నిర్మించే ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన సముదాయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఆర్య వైశ్యులు వేలాదిగా తరలి రావాలని తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం ఉప్పల్ బగాయతులో జరిగిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమరవాది మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన నిర్వహించే భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్రంలోని ఆర్యవైశ్య సోదరీ సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలోని ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు బాధ్యత వహించి అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని వైశ్యుల సత్తా ను చాటాలని, రాబోయే ఎన్నికల్లో మన ఐక్యత ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సుమారు 30 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో అంగరంగ వైభవంగా నిర్మాణం జరగనుందని ఆయన వివరించారు. భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ కీలక భూమిక పోషించాలని అధ్యక్ష కార్యదర్శులు బెలిదే రమేష్ గుప్తా, బచ్చు నగేష్ గుప్తా లకు సూచించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ బగాయతులో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ భవన సముదాయం ఏర్పాటు కావడం జిల్లాకే గర్వకారణమని మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి బెలిదే రమేష్ గుప్తా , బచ్చు నగేష్ గుప్త లు అన్నారు. భవన సముదాయ నిర్మాణంలో తమ వంతు బాధ్యతగా కీలకపాత్రను పోషిస్తామని తెలిపారు. మేడ్చల్ జిల్లాలోని ఆర్యవైశ్యులందరూ ఈనెల 13న జరిగే భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నందున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వం కేటాయించిన ఉప్పల్ భగత్ స్థలంలో ఉదయం 8 గంటలకు శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తున్నామని దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొనవచ్చు అని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ కమిటీ చైర్మన్ అగ్రి వెంకటేష్, మాజీ కోశాధికారి నేతి రాములు,ఉపాధ్యక్షుడు ఊరే లక్ష్మణ్ ,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు భేలిదే రమేష్,ప్రధాన కార్యదర్శి బచ్చు నగేష్ కుమార్,మెంబర్ షిప్ కమిటీ చైర్మన్ పెరుమాళ్ అనిల్ బాబు, కాసం వెంకట హరి, పెద్ది శ్రీనివాస్, తారకేష్, రమేష్, బిక్కుమల్ల రమేష్, పొద్దుటూరు నర్సిం గరావు, సత్యనారాయణ, పవన్,సుధాకర్,శ్రీను,సంతోష్ రాష్ట మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి సామ్రాజ్య లక్ష్మి,ఉపాధ్యక్షురాలు బచ్చు సుదీప,భేలిదే వసంత,బచ్చు సరిత,పోలా చందన,శిరీష, వివిధ మండలాల, పట్టణ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, సభ్యులు, ఆర్యవైశ్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.